SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 214 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 13 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

## దిల్లీలో... గాలిదుమారం

- విమానాలకు తీవ్ర అంతరాయం

**సమయం న్యూస్, దిల్లీ:** గాలి దుమారం, రద్దీ కారణంగా దిల్లీలో శనివారం విమానాలకు తీవ్ర అంతరాయం కలిగింది. 450కి పైగా విమానాలు ఆలస్యమయ్యాయి. కొన్ని రద్దయ్యాయి. వందల మంది ప్రయాణికులు విమానాశ్రయంలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. నిర్వహణ పనుల కోసం దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో (ఐజీఐఏ) ఒక రన్‌వే మూసివేయగా.. మూడు పని చేస్తున్నాయి.

తరువాయి 2లో





## తొలుత మూడు మండలాల్లో భూభారతి

- ప్రయోగాత్మకంగా అమలు.. అనంతరం రాష్ట్రమంతా విస్తరణ
- ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ
- పోర్టల్‌పై అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- 'ఇందిరమ్మ ఇళ్ల' దందాలు చేస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశం

2లో

## మరలిపోయిన వనరుషి

- పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య గుండెపోటుతో కన్నుమూత
- మొక్కలు నాటే యజ్ఞంలో ముగిసిన ఓ గొప్ప శకం
- ధరిత్రి ముద్దుబిడ్డను కోల్పోయామని ప్రముఖుల నివాళి

2లో



## మదురై తరహాలో భద్రకాళి ఆలయం

- రూ.54 కోట్లతో అభివృద్ధి పనులు
- త్వరలో ప్రభుత్వానికి రాజగోపురాల డీపీఆర్

**సమయం న్యూస్, వరంగల్ :** వరంగల్‌లోని భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు వడివడిగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో తమిళనాడులోని మదురైలోని మీనాక్షి అమ్మవారి దేవాలయం నమూనాలో అభివృద్ధి చేసేలా రూ.54 కోట్లతో ఇటీవల పనులు ప్రారంభించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యవేక్షిస్తున్నారు. ఆలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధికి రూ.30 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రత్యేక రోజుల్లో భద్రకాళి అమ్మవారి ఊరేగింపులు, వాహన సేవలకు ఉపయోగపడేలా 30 అడుగుల వెడల్పుతో

తరువాయి 2లో





## రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతికీ గడువు!

- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి
- లేదంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు
- తమిళనాడు వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- గవర్నర్ల నిష్క్రియపైనా న్యాయ సమీక్ష...
- ఆ అధికారం తమకుందన్న ధర్మాసనం

2లో

## సర్కారుకే సన్నాలు..!

**బోనస్ లబ్ధితో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయం**

- అంచనాలకు మించి వస్తున్న సన్న ధాన్యం
- ప్రైవేటు వ్యాపారులకు అమ్మేందుకు ఆసక్తి చూపని రైతులు

**సమయం న్యూస్, నిజామాబాద్, కరీంనగర్, కామారెడ్డి;** ఈటీవీఖమ్మం: సన్నధాన్యానికి ఉన్నడిమాండ్ దృష్ట్యా.. ప్రైవేటు వ్యాపారులు నేరుగా రైతుల నుంచి కల్లాల్లోనే కొనుగోలు చేసేవారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించాలంటే.. అక్కడి వరకూ రవాణా చేయడం, నిర్ణీత తేమ శాతం వచ్చేవరకూ ఆరబెట్టడం రైతులకు ప్రయాసతో కూడుకున్న పని. దీంతో సన్న ధాన్యం పండించిన

తరువాయి 2లో



## వైభవంగా .. హనుమాన్ జయంతి

**సమయం న్యూస్, దిల్లీ:** దేశవ్యాప్తంగా హనుమాన్ జయంతి ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శనివారం విస్తృతంగా శోభాయాత్రలు, హారతులు, భక్తి గాన కార్యక్రమాలు జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనందం, ఆరోగ్యం సంపదలతో ప్రజలందరూ వర్ధిల్లాలని ఆయన తన సోషల్ మీడియా

తరువాయి 2లో







## రద్దీ రోడ్డుపై ఆవుకు రొట్టె విసిరిన వ్యక్తి..

- కారు దిగొచ్చిన దిల్లీ ముఖ్యమంత్రి

2లో

## రాజధానికి రుణాలిచ్చేందుకు బ్యాంకుల ఆసక్తి

- ఇప్పటికే రూ.26 వేల కోట్లు మంజూరు
- కేఎఫ్‌డబ్ల్యూ నుంచి త్వరలో రూ.5 వేల కోట్లు
- అప్పు ఇచ్చేందుకు దేశీయ బ్యాంకులూ సుముఖత
- బాండ్ల ద్వారానూ సమకూర్చుకునేలా ప్రభుత్వ ప్రణాళిక

2లో



# తొలుత మూడు మండలాల్లో భూభారతి

హైదరాబాద్: రాష్ట్రంలో భూభారతి పోర్టల్‌ను తొలుత ఎంపిక చేసిన మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. పోర్టల్‌పై అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సేవలను విస్తరించనున్నారు. పోర్టల్‌ను ఈ నెల 14న (సోమవారం) ప్రారంభించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించి.. అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపైనా ఆయన సమీక్షించారు. భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉండేలా పోర్టల్‌ను రూపొందించామని సీఎం తెలిపారు. భూభారతి ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్రంలో మూడు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి.. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు పోర్టల్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని మండలాల్లోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. వెబ్‌సైట్‌తోపాటు యాప్‌ను పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని, ఇందిరమ్మ కమిటీలు రూపొందించిన జాబితాను మండల అధికారులతో కూడిన బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు పొంది నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు మంజూరైన ఇంటికి వారి సౌలభ్యం ఆధారంగా విలువలో అదనంగా 50% మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. లబ్ధిదారులకు ఆర్థికపరమైన ఊరట కల్పించేందుకు సిమెంటు, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని సీఎం తెలిపారు. సమీక్షలో మంత్రి పొంగులేటి, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, రెవెన్యూశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్, సీఎం ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాసులు, భూచట్టాల నిపుణుడు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మరలిపోయిన వనరుషి



ఖమ్మం : మొక్కలు నాటడానికి, చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని ధారపోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు, పచ్చని వనాల కోసం ఐదు దశాబ్దాలపాటు పరితపించిన మహనీయుడు... ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ గ్రహీత దరిపల్లి రామయ్య (79) ఖమ్మం గ్రామీణ మండలం రెడ్డిపల్లిలోని తన స్వగృహంలో శనివారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తెల్లవారుజామునే కుటుంబ సభ్యులు ఆయన్ను నిద్రలేపగా కదలిక లేకపోవడంతో తక్షణమే ఖమ్మం సర్వజనాసుపత్రికి తరలించారు. అప్పటికే రామయ్య మృతి చెందినట్లు ఆ ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెడ్డిపల్లికి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. అంత్యక్రియలను ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఆ రోజు నేను లేనట్లే లెక్క!**

రామయ్య 1946 జులై 1న జన్మించారు. వనజీవి రామయ్య, జానమ్మ దంపతులకు ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి. గతంలో అనారోగ్యంతో ఇద్దరు కుమారులు మృతి చెందారు. భార్య, చిన్న కుమారుడు, కుమార్తె ఉన్నారు. రామయ్య తన ఐదో ఏట నుంచే రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం మొదలుపెట్టారు. కొండలు, గుట్టలపై విత్తనాలు చల్లేవారు. ప్రధానంగా భార్య జానమ్మ సహకారంతో ఐదు దశాబ్దాల నుంచి ఈ ప్రక్రియను ప్రతిరోజూ ఒక యజ్ఞంగా కొనసాగించి... కోటికి పైగా మొక్కలు నాటారు. గుండెకు శస్త్రచికిత్స చేసినా విశ్రమించలేదు. 'మొక్క నాటని రోజు నేను మరణించినట్టే లెక్క' అని ఎన్నో వేదికలపై వ్యాఖ్యానించడం గమనార్హం. తన కుమారుడు, కుమార్తె వివాహాల శుభలేఖలపై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ముద్రించారు. తన మనుమరాళ్లకు కబంద పుష్పం, చందన పుష్పం, వనశ్రీ, హరితారణ్య అనే పేర్లు పెట్టి ప్రకృతిపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా బెంగళూరుకు చెందిన అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే సంస్థ 2013 ఏప్రిల్ 8న డాక్టరేట్ ప్రదానం చేసింది. 2017 మార్చి 30న నాటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతులమీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. అప్పట్లో ప్రధాని మోదీ.. ''రామయ్యా భావితరాలకు గుర్తుంటావయ్యా'' అంటూ ప్రశంసించారు.

**ఇక మొక్కలెవరు నాటుతారు నాన్నా?**

''మాకు ప్రకృతి పాఠాలు నేర్పి తిరిగిరాని లోకాలకు పయనమయ్యావా నాన్నా.. ఇప్పుడు మొక్కలు ఎవరు నాటుతారు.. వాటికి నీళ్లుపోసి ఎవరు సంరక్షిస్తారు'' అంటూ రామయ్య పిల్లలు విలపిస్తున్నారు. భార్య జానమ్మ మాట్లాడుతూ... ''వనజీవి భార్యగా ఆయన ఆశయాలు, సేవల్లోనూ భాగస్వామినయ్యా. కుటుంబం కంటే సామాజిక సేవకే ఆయన అధిక ప్రాధాన్యమిచ్చారు. వనజీవి పేరిట స్మృతివనం ఏర్పాటుచేసి భావితరాలకు ఆయన గురించి తెలియజేయాలి'' అని ఆకాంక్షించారు.

## వైభవంగా ముగిసిన శ్రీవారి వసంతోత్సవాలు



తిరుమల : తిరుమలలోని శనివారం సాలకట్ల వసంతోత్సవాలు వైభవంగా ముగిశాయి. చివరిరోజు వసంతోత్సవ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామితోపాటు శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి, శ్రీరుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివార్లకు వసంతోత్సవ సేవ నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేశారు. ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడ సేవను వార్షిక వసంతోత్సవాల కారణంగా తితిదే రద్దు చేసింది. కార్యక్రమంలో జీయంగార్లు, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## దిల్లీలో గాలిదుమారం

(మొదటిపేజీ తరువాయి)

దీంతో విమానాల రద్దీ నెలకొంది. దీంతోపాటు ప్రతికూల వాతావరణం కారణంగా విమానాలు ఆలస్యమయ్యాయి. విమానాల ట్రాకింగ్ వైబ్‌సైట్ ఫ్లైట్‌ట్రేడర్24.కామ్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం 450కిపైగా విమానాలు ఆలస్యమయ్యాయి. ఒక్కో విమానం టేకాఫ్ సగటు ఆలస్యం 50 నిమిషాలకు పైగా ఉంది. 18 విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. దిల్లీలో కొనసాగుతున్న విమాన ట్రాఫిక్ రద్దీ కారణంగా టేకాఫ్, ల్యాండింగ్ క్లియరెన్స్ ఆలస్యమవుతోందని 'ఎక్స్'లో ఇండిగో సంస్థ ప్రకటించింది. తమ సిబ్బంది సర్వీసులను మెరుగుపరుస్తున్నారని దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (డయల్) శనివారం 'ఎక్స్'లో వెల్లడించింది. సాయంత్రం 7.19 గంటలకు విమానాలన్నీ సమయానికి నడుస్తున్నాయని మరో పోస్టు పెట్టింది

## వైభవంగా .. హనుమాన్ జయంతి

(మొదటిపేజీ తరువాయి)

పోస్టులో పేర్కొన్నారు. దిల్లీలోని సున్నిత ప్రాంతమైన జహంగీర్‌పురి ప్రాంతంలో విశ్వ హిందూ పరిషత్ ఊరేగింపు నిర్వహించేందుకు శాంతిభద్రతల రీత్యా పోలీసులు నిరాకరించారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ పట్టణంలో భారీ హనుమాన్ జయంతి ఊరేగింపు నిర్వహించారు. వారణాసిలో ఆలయాలు అందమైన అలంకరణలతో దర్శనమిచ్చాయి. పశ్చిమబెంగాల్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య భాజపా నాయకులు హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. తేనెటీగల దాడి: మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో హనుమంతుని జన్మస్థలంగా ప్రసిద్ధమైన అంజనేరిలో తేనెటీగలు దాడిచేయడంతో పలువురు భక్తులు గాయపడ్డారు. అంజనేరి కొండపై భక్తుల రద్దీ బాగా పెరిగిన పరిస్థితిలో తేనెటీగల దాడి జరిగింది.

## రద్దీ రోడ్డుపై ఆవుకు రొట్టె విసిరిన వ్యక్తి..

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో ముఖ్యమంత్రి రేఖాగుప్తా చేసిన పని అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. రద్దీగా ఉన్న రోడ్డుపై ఆవుకు ఆహారం విసిరేయడం చూసిన ఆమె...వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. ఆ వ్యక్తి వద్దకు వచ్చి ఇలా ఇంకోసారి చేయొద్దని చేతులు జోడించి విజ్ఞప్తిచేశారు. దిల్లీలోని హైదర్‌పుర్ ఫ్లైఓవర్‌పై శనివారం ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వీడియోను సీఎం శనివారం తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ''రొట్టె కేవలం ఆహారం మాత్రమే కాదు.. మన సంస్కృతి, సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీక. ఇలా రద్దీగా ఉన్న రోడ్లపైకి ఆహారాన్ని విసిరేయడం వల్ల వాటిని తినేందుకు ఆవులు, ఇతర జంతువులు అక్కడికి వస్తాయి. అప్పుడు మూగజీవులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఇది వాహనదారులు, రోడ్లపై నడిచే వారికీ ప్రమాదమే. అంతేకాదు.. ఆహారాన్ని ఇలా అగౌరవపర్చకూడదు. దిల్లీ వాసులందరికీ నా అభ్యర్థన ఒక్కటే. రోడ్లపై ఆహారాన్ని విసరొద్దు. మూగజీవాలను ప్రేమించండి. మన సంస్కృతిని గౌరవించండి. రహదారి భద్రతను పాటించండి'' అని రేఖా గుప్తా రాసుకొచ్చారు.

## సర్కారుకే సన్నాలు!

(మొదటిపేజీ తరువాయి)

రైతులు వ్యాపారులకు విక్రయానికే మొగ్గు చూపేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. రబీ సీజన్‌లో ధాన్యం అమ్మకాలకు రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే వెళుతున్నారు. నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, పెద్దపల్లి, కామారెడ్డి తదితర జిల్లాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుండటమే ఖరీఫ్‌లో బోనస్ రావడంతో.. వానాకాలం సీజన్‌లో బోనస్ పథకంపై స్పష్టత విషయంలో ఒకింత ఆలస్యమైంది. ఆ సీజన్‌లో 4.48 లక్షల మంది రైతులు 23.98 లక్షల టన్నుల సన్న ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించారు. బోనస్ రూపంలో రూ.1199.22 కోట్లు పొందారు. యాసంగిలోనూ బోనస్ ఇస్తామని చెప్పడంతో.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే రైతులు తరలిస్తున్నారు. పౌరసరఫరాల సంస్థ రబీ సీజన్‌లో 70.13 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కొనుగోలు కేంద్రాలకు 46.71 లక్షల టన్నుల (66 శాతం) దొడ్డు ధాన్యం, 23.42 లక్షల టన్నుల (34 శాతం) సన్నధాన్యం వస్తాయని అంచనా వేసింది. వాస్తవ పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యంలో సన్నాలు భారీగా ఉంటున్నాయి. నాలుగింట మూడొంతులు సన్నధాన్యం కాగా, ఒకవంతు మాత్రమే దొడ్డు ధాన్యం ఉంటున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకూ దొడ్డురకం 0.36 లక్షల టన్నులు (రైతులు 4,382 మంది), సన్నరకం 1.54 లక్షల టన్నుల (రైతులు 14,966 మంది)ను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సేకరించింది. సన్నరకం ధాన్యానికి చెల్లించాల్సిన బోనస్ రూ.17.97 కోట్లుగా ఉంది. రాష్ట్ర బడ్జెట్‌లో సన్నబియ్యం బోనస్‌కు ప్రభుత్వం రూ.1,358.46 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలకు అంచనాలకు మించి వస్తున్న సన్నధాన్యం లెక్కలను చూస్తుంటే బోనస్‌కు చెల్లించాల్సిన మొత్తం రూ.2 వేల కోట్లు దాటే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**వ్యాపారులు తిరుగుముఖం..**

కర్ణాటకతో పాటు రాష్ట్రంలోని మిర్యాలగూడ ప్రాంత రైస్ మిల్లుల వ్యాపారులు ప్రతి సీజన్‌లో నిజామాబాద్ సహా పలు జిల్లాలకు వచ్చి పచ్చి ధాన్యాన్ని (సన్నాలు) కొనుగోలు చేస్తుంటారు. మొదట్లో కొందరి వద్ద ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేయటం.. ధాన్యం ఎక్కువ మొత్తంలో వచ్చే సమయానికి ధర తగ్గించడం చేసేవారు. ప్రస్తుతం ప్రభుత్వమే మద్దతు ధరకు తోడు బోనస్ ఇస్తుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపే చూస్తున్నారు. ఈ మార్పును చూసి ప్రైవేటు వ్యాపారులు వెనుతిరుగుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

## మదురై తరహాలో భద్రకాళి ఆలయం

(మొదటిపేజీ తరువాయి)

మాడవీధుల డిజైన్‌లను ఖరారు చేశారు. ప్రస్తుతం దేవాలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధికి ఖాళీ స్థలాలను చదును చేసే పనులు సాగుతున్నాయి. మరోవైపు ఆలయం నాలుగువైపులా రాజగోపురాలను నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.24 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. మదురైతోపాటు తంజావూరుకు చెందిన స్తపతులతో త్వరలోనే దేవాదాయ శాఖ ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయనున్నారు. భద్రకాళి అమ్మవారి విగ్రహం 9 అడుగుల వెడల్పు, 9 అడుగుల పొడవుతో పశ్చిమాభిముఖంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో 5 వేల మంది భక్తులు వస్తుండగా ఏడాదికి నాలుగుసార్లు జరిగే ఉత్సవాలు, ప్రత్యేక రోజుల్లో 15 వేల మంది వరకు అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయం చరిత్ర అందరికీ తెలిసేలా నిర్మాణాలు ఉండాలని ప్రభుత్వం సంకల్పించింది. క్రీ.శ.1323లో కాకతీయ సామ్రాజ్యం పతనానంతరం 625 ఏళ్లు ప్రాభవం కోల్పోయిన ఆలయానికి పునర్వైభవం కల్పించేలా 1948లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బీఎస్ గణేశ్‌శాస్త్రీ దాతల సహకారంతో పునరుద్ధరణ చేశారు. 1986లో దక్షిణ భారత ఆలయాల సంప్రదాయాలకనుగుణంగా ఆలయ శిఖరం, మహామండపం, సాలహారాలను నిర్మించారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత ఇప్పుడు ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

## రాజధానికి రుణాలిచ్చేందుకు బ్యాంకుల ఆసక్తి

అమరావతి: జగన్ ప్రభుత్వ విధ్వంసంతో తీవ్రంగా దెబ్బతిన్న అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే పూర్తిస్థాయిలో పునరుద్ధరించడంలో కూటమి ప్రభుత్వం విజయవంతమైంది. అమరావతి పనులు మళ్లీ పట్టాలకెక్కడం, రాజధాని నిర్మాణాన్ని సర్కారు వేగంగా పూర్తి చేస్తుందన్న నమ్మకం కుదరడంతో రాజధానికి రుణాలిచ్చేందుకు పలు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ముందుకు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చొరవతో ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీలు కలిసి రూ.15,000 కోట్లు, హడ్కో రూ.11,000 కోట్ల రుణం మంజూరు చేయగా.. జర్మనీ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ కూడా రూ.5 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. వీటితో పాటు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐల కన్సార్షియం, పలు ఆర్థిక సంస్థలు సైతం రుణాలు ఇవ్వడానికి ఇప్పటికే సుముఖత వ్యక్తం చేశాయి.

**ఇప్పటికే రూ.26 వేల కోట్లు సిద్ధం**

రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం, ప్రధాన మౌలిక వసతులు (ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), రాజధానికి భూములిచ్చిన రైతులకు స్థలాలు కేటాయించిన ఎల్‌పీఎస్ లేఅవుట్‌ల అభివృద్ధి, వరద నివారణ చర్యలు, కాలువలు, జలాశయాల అభివృద్ధి వంటి పనుల్ని 92 ప్రాజెక్టులుగా విభజించిన సీఆర్‌డీఏ.. వాటికి మొత్తంగా రూ.65 వేల కోట్లు అవసరమవుతుందని అంచనా వేసింది. అందులో ఇప్పటికే ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు కలిపి రూ.26 వేల కోట్ల రుణం మంజూరు కాగా.. ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి రూ.4,285 కోట్లు, హడ్కో ద్వారా రూ.553.17 కోట్లు అడ్వాన్స్‌గా వచ్చాయి. అలాగే జర్మనీ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూతో రూ.5 వేల కోట్ల రుణానికి సంబంధించి సీఆర్‌డీఏ త్వరలో ఒప్పందం చేసుకోనుంది. మరోవైపు ఇప్పటి వరకు రూ.42,150 కోట్ల విలువైన 68 పనులకు టెండర్లు పిలిచింది. మిగతా ప్రాజెక్టులకూ దశలవారీగా వాటిని పిలవనుంది.

**పెట్టే ప్రతిరూపాయినీ తిరిగి సమకూర్చుకునేలా..**

రాజధాని నిర్మాణానికి పెట్టే ప్రతి రూపాయినీ అక్కడి నుంచే తిరిగి సమకూర్చుకునేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. అమరావతిలో ప్రధాన మౌలిక వసతుల కల్పనకు, ఎల్‌పీఎస్ లేఅవుట్‌లకు, పరిపాలన నగర నిర్మాణానికి, వివిధ సంస్థలకు కేటాయించేందుకు అవసరమైన భూమిని తీసేస్తే... సీఆర్‌డీఏ దగ్గర నికరంగా 3,500 ఎకరాల భూమి మిగలనుంది. దాన్ని తనఖా పెట్టడం, భవిష్యత్తులో దశలవారీగా విక్రయించడం, బాండ్‌లు జారీ చేయడం ద్వారా రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల్ని సీఆర్‌డీఏ సమకూర్చుకోవాలన్నది ఆలోచన.

## రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతికీ గడువు!

దిల్లీ: శాసనసభలు ఒకటికి రెండు సార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ నెల 8న సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. 415 పేజీల ఆ తీర్పులోని పూర్తి వివరాలు శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి వచ్చాయి.

**తీర్పులోని ముఖ్యమైన అంశాలు**

* కేసు విచారణ సందర్భంగా కేంద్ర హోంశాఖ సూచించిన 3 నెలల వ్యవధిని.. పరిశీలన నిమిత్తం గవర్నర్లు పంపించిన రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువుగా విధించడం సముచితమని భావించినట్లు ధర్మాసనం తెలిపింది.
* బిల్లుల ఆమోదానికి ఈ కాల వ్యవధిని మించి జాప్యం జరిగితే అందుకు గల కారణాలను నమోదు చేయాలి.
* రాష్ట్రపతి పరిశీలన కోసమంటూ బిల్లును గవర్నరు రిజర్వులో ఉంచడం, రాష్ట్రపతి కూడా సమ్మతి తెలపకుండా తన వద్దే నిలిపివేయడం వంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం నిస్సంకోచంగా సుప్రీంకోర్టులో సవాల్ చేయవచ్చు.
* బిల్లులకు ఆమోదం తెలిపే, తిరస్కరించే, రాష్ట్రపతికి పంపించే అధికారాన్ని గవర్నర్లకు రాజ్యాంగ అధికరణం 200 కల్పించింది. దాని అర్థం బిల్లులపై ఎప్పటికీ నిర్ణయం తీసుకోకుండా ఉండమని కాదు. రాష్ట్రాల్లో శాసన నిర్మాణ వ్యవస్థను స్తంభింపజేయమనీ కాదు. అకారణంగా బిల్లులను సుదీర్ఘకాలం నిలిపి ఉంచడం సరికాదని పంజాబ్ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది.
* మంత్రి మండలి సిఫార్సులను ఆమోదించడం రాష్ట్ర గవర్నర్ విధి. రెండోసారి కూడా ఆమోదించి పంపిన బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసమని నిలిపి ఉంచడం లేదా నివేదించడం భావ్యం కాదు.
* ప్రస్తుతం నిర్దేశించిన కాలవ్యవధిలోగా బిల్లులపై ఎటువంటి నిర్ణయం తీసుకోని గవర్నర్ల నిష్క్రియాపరత్వంపైనా న్యాయసమీక్ష అధికారం కోర్టులకు ఉంటుంది.



## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**అంబర్ పేట, ఏప్రిల్ 12, సమయం న్యూస్:** శనివారం అంబర్ పేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాచిగూడ, నల్లకుంట, బాగ్ అంబర్పేట, గోల్నాక అంబర్ పేట ప్రాంతంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ యాదవ్ దంపతులు, నాగేందర్ బాబ్జి, శ్రీరాములు ముది రాజ్, చంద్ర మోహన్,మిర్యాల రవీం దర్, రాజేష్, సునీల్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట నియోజకవర్గం బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ బి పద్మ వెంకటరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

*- అంబర్ పేట, సమయం న్యూస్*



## హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**: కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్**

**అంబర్పేట ఏప్రిల్ 12, సమయం న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో గల హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ కుటుంబ సభ్యులు సోదరుడు రజనీ కాంత్ గౌడ్ తో మరియు దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించి అనంతరం పటేల్ నగర్ చౌరస్తా నుండి హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మరియు దుర్గ నగర్,ప్రేమ్ నగర్ లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలకు నిర్వాహకుల ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పలు పార్టీల నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్తి కోసం తండ్రి నే కత్తితో పొడిచిన కన్న కొడుకు

నర్సాపూర్ ఏప్రిల్ 12, (సమయం న్యూస్) : నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామంలో అస్తి కోసం తండ్రిని కత్తితో పొడిచాడు వడ్ల దశరథ (56) కు ఇద్దరు కుమారులు ఉన్నారు పెద్ద కుమారుడు నాగరాజు చిన్న కుమారుడు శేఖర్ ఉన్నారు ఆస్తి పంచి ఇవ్వాలని పెద్ద కుమారుడు నాగరాజు తలచుగా గొడవలు పడేవాడు శనివారం ఉదయం



దశరథ భార్య స్వరూప పరిశ్రమలో పనిచేయడానికి వెళ్ళింది చిన్ కుమారుడు శేఖర్ కూడా పనులకు వెళ్ళాడు గమనించిన నాగరాజు ఇదే అదునుగా భావించి పదునైన కత్తితో తండ్రి దశరథ పై దాడి చేశాడు పలుచోట్ల కత్తి పోట్లు కు గురయ్యారు సుమారు ఉదయం 11 గంటల సమ యంలో దశరథ అరుపులు విన్న చుట్టుపక్కల వారు వచ్చి చూసే సరికి రక్తపు మడుగులో పడిపోయి ఉన్నారు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ సమీపంలో గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు ఆస్తికోసం తండ్రి పై దాడి చేయడం ఏంటి గ్రామం లొ చర్చిం చుకుంటున్నారు పోలీసులు కేసును విచారణ చేపడుతున్నారు

### హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న

## నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ఏప్రిల్ 12, (సమయం న్యూస్) :** హనుమాన్ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో హిందూ బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర జరిగింది రాయ్ రావు చెరువు దగ్గర ఉన్న హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి ప్రారంభమైన శోభాయాత్ర మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి వెంట చింతకుంట జల హనుమాన్ వరకు శోభాయాత్ర సాగింది ఈ యాత్ర లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ ,శ్రీధర్ గుప్తా పాల్గొన్నారు. అధిక సం ఖ్యలో హిందూ బంధువులు, పార్టీ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.






## ఆర్ ఐ టి కళాశాలలో వార్షికోత్సవాలు

**నర్సాపూర్ ఏప్రిల్ 12, (సమయం న్యూస్) :** బి వి ఆర్ ఐ టి కళాశాల 28 వ వార్షికోత్సవం జరిగాయి టీ వర్క్స్ తెలంగాణ ప్రభుత్వం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జోగేంధర్ తనికెళ్ళ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ల్యాబ్ ఎక్విప్మెంట్ ఉండడం వలన మంచి కాలేజీలో ఉద్యోగ అవకాశాలు వచ్చాయని చెప్పారు, హార్ట్ ఫియర్ ఇంటెలిజెన్స్ వారం రోజులలో చేసే పనిని రెండు రోజులో చేసే విధంగా సాంకేతిక విప్లవాలు వచ్చాయని విద్యార్థులు వాటిని నేర్చుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. మూసీన్ పిరమిడ్ సూత్రాల ప్రకారం విద్యార్థులు నడుచుకోవాలని ఇన్ని అవకాశాల కల్పిస్తున్న బీ వి ఆర్



ఐ టి గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, ప్లేస్ మెంటు అధికారి బంగారు రాజు డీ జీ ఎం కాంతారావు విద్యార్థి విద్యార్థులు వారి తల్లి తండ్రులు. పాల్గొన్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో పీ హెచ్ డి పూర్తి చేసిన అద్యాపకులను చాలువాల తో సత్కరించారు. మంచి ప్రమాణాలు డిపార్ట్మెంట్ ల వారికి బహుమతులు అందజేశారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

* **పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీరు అందించాం**
* **తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు**
* **చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**
* **వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**కరీంనగర్, ఏప్రిల్ 12, సమయం న్యూస్ :** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యాసంగి పంట కాలానికి పూర్తిస్థాయిలో సాగునీరు అం దించామని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని కరీంనగర్ జిల్లా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో, గంగాధర మండలం కురిక్యాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీపాద సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి, కడెం వంటి ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వరద కాలువ, కాకతీయ కాలువల ద్వారా సమృద్ధిగా సాగునీరు వస్తోందని తెలిపారు. చెప్పిన విధంగానే రెండు లక్షల రైతుల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి కట్టింగులు లేకుండా కొనుగోలుకు ఆదేశించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం సాగునీరు అందించి ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చూశామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ఇరిగేషన్ హబ్ గా మారుస్తామని, కోనసీమను తలపించే విధంగా చేస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ, త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి తిరుమల తిరుపతి, ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## పేదవాడికి ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**శివంపేట్ ఏప్రిల్ 12 ( సమయం న్యూస్)** : నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్వగృహంలో శనివారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరంతరం రైతుల, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని వారు అన్నారు, శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది కి 10,13,000 రూపాయల చెక్కులను అందజేశామని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,రవి నాయక్,భవన గారి శ్రీనివాస్,వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య,బిస్కుంది అంజయ్య, మధు, రాజు,నాగేందర్,మండల మాజికో ఆప్షన్ మెంబర్ దావూద్ భాయ్,పోతారం మహేందర్,రవి యాదవ్,అల్లిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, పెద్ద గొట్టుముక్కల గ్రామ శాఖ అధ్యక్షులు హనుమంతు రెడ్డి, ఎతీశ్యం,హరి గౌడ్, కమలయ్య గారి వెంకటేష్, దేనబోయిన కృష్ణ, లస్కర్ ఆంజనేయులు, బాసంపల్లి ప్రభులింగం



గౌడ్, షేక్ అలీ, తిరుపతి రాథోడ్, ఈసారపు రాజు గౌడ్, అరుణ్, మహేష్, సోను, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సంపాదకీయం

### ధాన్యం సేకరణలో
# అస్పష్ట విధానం !

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు... ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు నిర్ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యవహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

---

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

* మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం
* కరీంనగర్ జిల్లా మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ
* మహిళా ప్రాంగణంలో ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ప్రారంభం



కరీంనగర్, ఏప్రిల్ 12, సమయం న్యూస్ : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని కరీంనగర్ జిల్లా మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో కరీంనగర్ జిల్లా ఎల్‌ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని కోటీశ్వరులు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాం టీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటివి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఈ ఆటో డ్రైవింగ్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారు ఆటో కొనుగోలు కోసం పెట్టుబడి సాయం చేస్తూ ఉపాధి మార్గాన్ని చూపిస్తామని అన్నారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చని, తద్వారా రోజు వారి ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. జీవన ప్రమాణానికి, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం అవసరమైన ఈ రోజుల్లో స్వయం ఉపాధి మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్,టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇచ్చే వారమని అన్నారు. మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామని తెలిపారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జైభారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ప్రాంగణం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర పాల్గొన్నారు.




---

# సిపిఆర్ చేసి.. వ్యక్తి ప్రాణం కాపాడిన పోలీసులకు అభినందనలు

* ప్రోత్సాహం అందించిన నవీన్ గుప్తా, ఎస్సై మధుకర్ రెడ్డి

**శివంపేట్ ఏప్రిల్ 12 (సమయం న్యూస్)** : శివంపేట మండలం దేవమ్మ గూడెం తాండ కు చెందిన లుంసావత్ రాజు ఆత్మహత్యకు ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న టైంలో సమయానికి హాజరై అతనికి సిపిఆర్ చేసి ప్రాణాపాయం నుంచి రక్షించిన శివంపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మహేందర్ మరియు విష్ణువర్ధన్ గార్లను అభినందించి శాలువాతో సన్మానించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి మరియు పులిమామిడి నవీన్ గుప్తా, ఎస్సై మధుకర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. కానిస్టేబుల్ మహేందర్ విష్ణువర్ధన్ లకు నవీన్ గుప్తా 5000 రూపాయలు ఎస్ఐ మధుకర్ రెడ్డి 1000 రూపాయలు ప్రోత్సహం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి,ఏ ఎస్ ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, కమలయ్య గారి వెంకటేష్, ప్రభు లింగం గౌడ్, షేక్ అలీ, ఇసు గారి అరుణ్ కుమార్, ఈసారపు రాజు గౌడ్, సరిగారి హరి కృష్ణ, కమలయ్య గారి సురేష్, వర్రీ మహేష్ యాదవ్, మహమ్మద్ షబ్బీర్ పాషా, జీడిపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



---

## హనుమాన్ జయంతి సందర్భంగా
# అంజన్న సన్నిధిలో భక్తుల సందండి

**శివ్వంపేట ఏప్రిల్ 14 (సమయం న్యూస్)** : మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభు శర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.



---

# పౌర్ణమి సందర్భంగా బగలాముఖి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి

* కీ.శే. అంజమ్మ పెద్ద గౌని లింగయ్య గౌడ్ స్మారకార్థము మహా అన్నప్రసాద వితరణ

**శివ్వంపేట ఏప్రిల్ 12 (సమయం న్యూస్)**: శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి ప్రీతివంతమైన రోజు పౌర్ణమి కావడంతో దేశ నలుమూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. పౌర్ణమి సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాము ఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృతాలతో అభిషేకం ఆ రిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగిం చారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింపజేసే శత్రుకారిని స్తంభదేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలితాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





**భక్తులకు అన్నదాన కార్యక్రమం**

భగలాముఖి ఆలయానికి వచ్చిన భక్తులకు హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని శివకుమార్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పెద్దగోని శివకుమార్ గౌడ్ తల్లిదండ్రులు కీ.శే. అంజమ్మ పెద్ద గౌని లింగయ్య గౌడ్ స్మారకార్థము మహా అన్నప్రసాద వితరణ చేశారు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన



**జిన్నారం, ఏప్రిల్ 12 (సమయం న్యూస్):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిన్నారం ఎస్సై నాగలక్ష్మి తెలిపారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఎస్సై నాగలక్ష్మి సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఇంటి వద్ద ఉంటూ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్స్ ను అధికంగా వినియోగిస్తు నానా రకాల యాప్స్ ను డౌన్ లోడ్ చేసుకుంటారని ఆ క్రమంలో మొబైల్స్ లో ఉన్న సమాచారాన్ని వాడుకునేందుకు మనకు తెలియకుండానే అనుమతులు ఇస్తుంటామన్నారు. అలా చేయడం వల్ల మన యొక్క మొబైల్ లోని పూర్తి సమాచారం నేరగాళ్లకు చేరుతుందన్నారు. దానితో మన బ్యాంక్ యొక్క లావాదేవీలను సైబర్ నేరగాళ్లు చూసి మనల్ని మోసం చేసే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాలు జరిగితే గంట లోపు 1930 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. జరిగిన మోసాన్ని గుర్తించి డబ్బును తిరిగి పొందేందుకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. మొబైల్ వాడేటప్పుడు ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వారు పేర్కొన్నారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ లు అడిగితే చెప్పొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కరరావు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి.. భారీ ర్యాలీ

**జిన్నారం, ఏప్రిల్ 12 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం, గుమ్మడిదల మండలాలలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం జిన్నారంలో మండల హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. తెల్లవారుజామున ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభి షేకాలు నిర్వహించారు. యువకులు జిన్నారం నుంచి పెద్దమ్మ గూడెం, ఊట్ల, మంగంపేట్, ఇస్లాం పూర్, జంగం పేట్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జైశ్రీరామ్..జై జై శ్రీ రామ్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు వడ్ల ఆనంద్ చారి మాట్లాడుతూ హిందూ బంధువులు ఎకతాటి పైకి వచ్చి మన ధర్మాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఉపాధ్య క్షులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి బ్రహ్మేందర్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు, నాయకులు రాజిరెడ్డి, రాజు రెడ్డి, సుధాకర్, ఆనంద్ చారి, అశోక్ చారి, రంగారెడ్డి, యాది రెడ్డి, రాజు, శ్రీనివాస్, శ్రీధర్ వివిధ గ్రామాల యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

# చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు



**జిన్నారం, ఏప్రిల్12 (సమయం న్యూస్):** ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీలో నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి నియోజకవర్గ, మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా వరంగల్ లో జరిగే భారీ బహిరంగసభ కు నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పిటిసి కోలాన్ బాల్ రెడ్డి, పటాన్ చెరు మాజీ జడ్పీటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, రాష్ట్ర యువత నాయకుడు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు ప్రకాష్ చారి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ గౌడ్, కొరివి ఆంజనేయులు, శివ రాజు, మాణిక్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, రమేష్, శ్రీధర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోధన్ నియోజకవర్గం శక్కర్ నగర్ కాలనీ లోని హనుమాన్ వ్యాయామశాల భవన ప్రారంభం..

బోధన్. ఏప్రిల్12. సమయం న్యూస్ : బోధన్ శక్కర్ నగర్ N. D. S. L. కాలనీలో శనివారం హనుమాన్ వ్యాయామశాల మరియు హనుమాన్ విగ్రహం ప్రతిష్టపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అడ్లూరి శ్రీనివాస్ . గత 50 సంవత్సరాలుగా ఉన్న భవనం శిదిలావస్థకు చేరుకోవడం తో నూతన భవననిర్మాణనికి గత సంవత్సరం 2024మార్చ్ లో పనులు అడ్లూరి శ్రీనివాస్ఆధ్వర్యంలోప్రారంభించి, 12 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్టపించారు. ఇందూర్ విభాగ్ RSS కార్యవహ శ్రీ దిగంబర్ జీ ముఖ్య వక్తగా హాజరై మార్గదర్శనం చేశారు. కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ లు రవీందర్ యాదవ్ , పెర్కా స్వామి , D శ్రీనివాస్, గుండెబోయిన శేఖర్ ,దాసు, రాంబాబు, పెర్కా వెంకటేష్, శివ, బాలకృష్ణ , అశోక్, శ్రీకాంత్, ఉషన్, స్వామి పట్టణ వ్యాపార వేత్తలు, విద్యా సంస్థల ప్రతినిధిలు, న్యాయవాదులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు, కిక్కిరిసిన ఆలయాలు





బోధన్ పట్టణం, 12 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని మారుతి మందిరం,నడి ఊరు హనుమాన్ మందిరం, కొండెంగ హనుమాన్ మందిరం, నిఖిల్ దాం తదితర హనుమాన్ మందిరాలలో శనివారం రోజున హనుమాన్ జయంతోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలను పుష్పాలతో మామిడి ఆకులతో విద్యుత్ దీపాలతో తోరణాలతో అందంగా అలంకరించారు. ప్రాతః కాలం నుండి స్వామి వారికి పంచామృత, సింధూర, మంత్రపుష్ప పత్ర అభిషేకాలు, అర్చనలు, మంగళ నీరాజనాలు నిర్వహించారు. ప్రత్యేకంగా మారుతి మందిరంలో గౌరీ గణపతి, నవగ్రహ ఆరాధన, శ్రీ రామనామ హోమం, పూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. భక్తులు ఉదయం నుండే ఆలయాలకు విచ్చేసి స్వామివారినీ దర్శించుకోనీ తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల కొరకై అన్ని ఆలయాల వద్ద అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం మహిళలు ద్వారకపూడి నుండి కొత్త బస్టాండ్ మీదుగా హెడ్ పోస్ట్ ఆఫీస్ మీదుగా మారుతి మందిర్ వరకు బైక్ పై ర్యాలీ నిర్వహించారు. ఉత్సవమూర్తుల ఊరేగింపు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మారుతీ మందిరం నుండి వీర హనుమాన్ విజయయాత్ర అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ తిరిగి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ధర్మస్థలి వరకు కొనసాగింది. పాత బస్టాండ్ లో యాత్రకు విచ్చేసిన అందరిచే ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ చే హనుమాన్ చాలీసా పఠనం చేయడం జరిగింది. నగరమంతా కాషాయమయంతో నిండిపోయి జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో మార్మోగుతూ యాత్ర దిగ్విజయంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయాల ప్రధానార్చకులు ప్రవీణ్ మహారాజ్, ఉదయ్ శర్మ, బోధన్ విడిసి చైర్మన్ గంగాధర్ రావు పట్వారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, ఆలయాల కార్యనిర్వాహణాధికారి రాములు, ఏసిపి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, శివాలయ మారుతి ఆలయ చైర్మన్లు హరికాంత్ చారి, గుండేడి శంకర్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రముఖులు కుశాల్ పటేల్, శివ, కోటేశ్వర్, హరికృష్ణ , నాయకులు అంకు దాము, రామరాజు, సుధాకర్ చారి, శివాలయ మాజీ చైర్మన్ బీర్కూర్ శంకర్ బుజ్జి, నిఖిల్ దాం సంస్థ సభ్యులు సాయా గౌడ్, వీడీసీ, ఆలయాల కమిటీల సభ్యులు, పట్టణ ప్రముఖులు, వీహెచ్పీ బజరంగ్దళ్ ప్రముఖులు, హనుమాన్ మాలాధారులు, యువత తదితరులు భారీ ఎత్తున తరలివచ్చి హనుమాన్ విజయాత్రను దిగ్విజయం చేయడం జరిగింది.





# నూతన బోర్ మోటార్ ను బహుకరించిన అపర భగీరథుడు !

* **తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.!!**

శివంపేట్ ఏప్రిల్ 12 (సమయం న్యూస్) : శివంపేట్ మండల కేంద్రంలోని గత కొన్ని నెలలుగా 2, 7. 8. 9. వార్డుల ప్రజల కు నీటి సమస్య ఉందందున జట్ పంపు కొత్త బోరు మోటర్ నుబిగించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 15000.వేలు విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ, బాసంపల్లి పొచగౌడ్,వంజరి కొండల్, బాసంపల్లి రామాగౌడ్ దొడ్ల అశోక్, వరగంటి రమేష్ గుప్త,కమలయ్య గారి మల్లేష్,కమలయ్య గారి అర్జున్ కమలయ్య గారి కృష్ణ, పూస బలరాం గౌడిగూడెపు నర్సింలు,ఖదిర్, లష్కర్ గొండ స్వామి వజ్జ వెంకటేష్ పుల్లయ్య గారి నాగరాజ్ ,భలేష్,కమలయ్య గారి ఆంజనేయులు, గౌడిగూడెపు ఆంజనేయులు, దర్గా కొండల్, దర్గా శోభన్, కమలయ్య గారిశ్రీకాంత్, కమలయ్య గారి దిలీప్,కమలయ్య గారిఅరవింద్, వార్డు ప్రజలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణలతో ఉత్తమ ఫలితాలు...

* **ప్రభుత్వ కళాశాలల్లో దశాబ్ద కాలంలోనే అత్యధిక ఉత్తీర్ణత**
* **విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు**

అమరావతి: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు గత దశాబ్ద కాలంలోనే ఈ ఏడాది అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇంటర్ రెండో సంవత్సరం 69 శాతం ఉత్తీర్ణతతో గతేడాది కంటే 11 శాతం, మొదటి సంవత్సరంలో 47 శాతం ఉత్తీర్ణతతో 9 శాతం పెరుగుదల నమోదైందని 'ఎక్స్'లో శనివారం పేర్కొన్నారు. ఉత్తీర్ణత సాధించిన ఇంటర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. "విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు మెరుగైన ఫలితాల్ని ఇస్తున్నాయి. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, తరగతుల వారీ వాట్సప్ గ్రూపులు, కేంద్రీకృత మదింపు, పర్యవేక్షణ, కేర్‌టేకర్ విధానం తదితరాలు విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడానికి దోహదం చేశాయి' అని పేర్కొన్నారు.





## గ్రామ గ్రామాన చలో వరంగల్ వాల్ రైటింగ్

*** పరిశీలించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

శివంపేట్ ఏప్రిల్ 12( సమయం న్యూస్): ఈ నెల 27వ తేదీన తలపెట్టిన చలో వరంగల్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ శాసనసభ సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి పార్టీ శివంపేట్ మండల నాయకులు తో కలిసి పెయింటింగ్ కలర్ రాయడం జరిగినది ఈనెల 27నా భారత రాష్ట్ర సమితి 25 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చలో వరంగల్ లో భాగంగా చిన్న గొట్టిముక్కుల చౌరస్తా నుండి ఉసిరిక పల్లి చౌరస్తా వరకు వాల్ రైటింగ్ పెయింటింగ్ ఎమ్మెల్యే పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్ జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్ శివంపేట మండల మాజీ ఉపాధ్యక్షులు వాకిటి హనుమంత్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ యాద గౌడ్ బిక్షపతి రెడ్డి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు శ్రీశైలం యాదవ్ బాబు రావు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు సరఫరా...

ఎల్ సి హైదరాబాద్ వసంతపురి క్లబ్ వారు హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు త్రాగునీరు అందించడం జరిగింది. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎన్, రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ మా లైన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం మానవసేవయే మాధవసేవ అనే దృక్పథంతో ముందుకు కొన సాగుతాం. ఈ కార్యక్రమానికి లయన్ మోహన్ రెడ్డి, లయన్ డాక్టర్ సంతోష్ కుమార్, లయన్ ఇబ్రహీం, లయన్ హరి గోపాల్ యాదవ్, లయన్ శేఖర్ మోరే, లయన్ పి వై రెడ్డి, లయన్ పవన్ తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

మల్కాజిగిరి ఏప్రిల్ 12 (సమయం న్యూస్) : మల్కాజ్గిరి 139 డివిజన్ వసంతపురి కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలు ఎంతో భక్తితో జరుపుకున్నారు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కాలనీ సభ్యులు ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో శోభాయాత్రను కూడా నిర్వహించారు



## వికారాబాద్ నియోజక వర్గంలో మెరుగైన రోడ్డు సౌకర్యానికీ కృషి

*** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.**

వికారాబాద్, ఏప్రిల్ 12 (సమయం న్యూస్) : గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కోట్ పల్లి మండలంలో పర్యటించి పిడబ్ల్యూడి రోడ్డు నుండి బార్వాద్ తాండా, మద్గుల తండా వరకు కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే బి.టి. రోడ్డు పనులకు కు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకం వల్ల ప్రజలు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

# నల్గొండ జిల్లా ను వ్యవసాయ హబ్ గా తీర్చి దిద్దేందుకు కృషి

*** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ ఏప్రిల్12 (సమయం న్యూస్) : నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇక్కడి వాతావరణం, నీటి వసతులు, నూతన పంటల సాగు ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ ను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఫాక్స్ నట్ మఖాన ప్రయోగాత్మక సాగును ప్రారంభించారు. రైతులు బాగుపడేందుకు ఒకే పంట పై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలని కలెక్టర్ సూచించారు .ఒకే పంటను సాగు చేయడం వల్ల కరువు లేదా తెగులు వంటివి సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడి పాటించి నట్లయితే ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా నుండి 4 వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్ పంపించడం జరిగిందని, ఈ బృందం అక్కడ మఖాన సాగు గురించి విత్తనం మొదలుకొని పంట కోత వరకు అన్ని విషయాలను అధ్యయనం చేసి ఇక్కడి రైతులతో వారి అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో మఖాన సాగును చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు 10 కిలోల విత్తనం వాడడం జరుగుతున్నదని, రెండు ,మూడు నెలల్లో ఈ విత్తనం ఒక ఎకరం క్షేత్రానికి తరలించనున్నట్లు తెలిపారు. పూర్తి సాంకేతికంగా పండించనున్న మఖాన సాగులో భాగంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం తో పాటు, కట్టంగూర్ రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో 3 ఎకరాలలో, నకిరేకల్ నియోజకవర్గంలో 2 ఎకరాలు, కొండ మల్లేపల్లి లో 4 ఎకరాలలో మఖాన సాగును చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు .అయితే చాలామందికి మఖాన సాగు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, నల్గొండ జిల్లాలో వాతావరణం అనుకూలంగా ఉంటుందా? లేదా? అనే అపోహలు ఉన్నాయని ,వీటిన్నింటిని పక్కనపెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలిమెట్టు ఎక్కినట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ మఖాన పంటలో భాగంగా 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే మఖాన ప్రాసెసింగ్ యూనిట్ ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నల్గొండ జిల్లా సాధారణ పంటలతో పాటు, వివిధ రకాల కొత్త పంటలను సాగు చేసేందుకు ఇక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ,వాతావరణం తో పాటు, మరిన్ని నీటి పారుదల సౌకర్యాలు రానున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ,రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునీకరణను రైతులు అనుసంధానం చేసుకొని నూతన వంటలు పండించేందుకు కొత్త వంగడాలను పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులపై రైతులకి కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం తో పాటు, కొండమల్లపల్లిలో ఉన్న కెవికె క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని , జిల్లా యంత్రాంగం తరఫున ఇకపై క్షేత్రస్థాయిలో సందర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు . ఆర్గానిక్ వ్యవసాయంపై ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నందున ఆర్గానిక్ వ్యవసాయంపై అవకాశాలు, ముఖ్యంగా కూరగాయలు, బత్తాయి,నిమ్మ వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం ,ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యాయానికి పంపిస్తామన్నారు. అలాగే కొండమల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయ పరంగా అధిక దిగుబడుల సాధనకు పరిశోధన చేస్తున్నారని, రైతులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప సాగర్ లో ఉన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలోఎక్కడా లేనివిధంగా లక్ష తొమ్మిది వేల క్వింటాల్ల నూతన విత్తన ఉత్పత్తిని చేపడుతున్నదని, ఎంతోమంది విద్యార్థులను చదివిస్తున్నదని అన్నారు .రైతులు వరి పైనే కాకుండా ఆరుతడి, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలన్నారు . ఉదాహరణకు జామ పంటతో కిలో 300 రూపాయల వరకు ఆదాయం అర్జించే అవకాశం ఉందని, రైతులు పంటలకు సంబంధించి కొత్త ప్రయోగాలు చేయాలని ,అయితే వారంతకు వారే ప్రయోగాలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని ,ఇందుకు కంప సాగర్, కొండమల్లేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాల సహకారం తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ ప్రాంతం కాలువల కింద సేద్యం చేస్తున్నారని, రెండో పంటకు కూడా ప్రభుత్వం నీరు ఇస్తున్నదని, అయితే వీటిని ఊరికే ఉపయోగించుకోకుండా వివిధ రకాల కొత్త పంటలను పండించేందుకు రైతులు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు .అయితే కొత్త పంటలు పండించడం వల్ల వచ్చే దిగుబడిని మార్కెట్ చేసుకునేందుకు రైతుల సందేహాల పరిష్కారంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్, కంప సాగర్ హార్టికల్చర్ హెడ్ లింగయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పంటలను పరిశీలించారు .అంతేకాక మొక్కలు నాటి, మఖాన సాగు విత్తనాలను వ్యవసాయ క్షేత్రంలో చల్లారు.

# మద్యం సేవించి వాహనం నడపడం నేరం

## చట్టపరమైన చర్యలు తప్పవు

*** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

హన్మకొండ ఏప్రిల్12 (సమయం న్యూస్) : మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా




వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో గత నెల రోజుల్లో ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 3029 కేసులు నమోదు కాగా, ఇందులో 53 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధించగా, మరో 15మంది వాహనదారులకు సామాజిక సేవ చేయాలంటూ కోర్టు తీర్పు నివ్వగా, 15లక్షల 72వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు అంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకనైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పలు డివిజన్ లలో అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ

*** 19, 24 డివిజన్ లలో సి సి రోడ్లు, డ్రైన్ లకు శంకుస్థాపనలు**

**వరంగల్ కార్పొరేషన్ ఏప్రిల్12 (సమయం న్యూస్):** వరంగల్ (తూర్పు) నియోజక వర్గ బల్దియా పరిధి 19వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో బల్దియా ఆధ్వర్యంలో రూ.33 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు, పైపులైన్, డ్రైన్ నిర్మాణం తో పాటు 24 వ డివిజన్ లోని షేర్ పుర పాఠక్ మేహాల్లా లో రూ.20 స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు,డ్రైన్స్ నిర్మాణానికి శనివారం రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా



కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే లతో పాటు కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, రమా తేజస్వి శిరీష్ , చింతాకుల అనిల్ కుమార్, స్థానిక నాయకులు మబ్బు ప్రవీణ్, మీసాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల పరిశీలన



* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

మెదక్ ఏప్రిల్ 12(సమయం న్యూస్): రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలన చేసారు.కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి సెంటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేసి లక్ష్యం మేరకు పనులను పూర్తి చేసి నిర్దేశించిన వేతనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ,జిల్లా కలెక్టర్ సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన అడవిలోకి వెళ్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేస్తున్న స్ట్రెచ్ పనులను పరిశీలించారు. అలాగే కూలీల సమస్యల తో పాటుగా పని వద్ద వేసవిలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడిగి తెలుసుకున్నారు కూలీలకు వేసవి లో కనీస వసతులసిను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని చెప్పారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. పర్వతాపూర్ గ్రామంలో 160 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. 5 మీటర్స్ పొడవు, 1 మీటర్ వెడల్పు , 0.5 మీటర్ లోతు పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను,



మాస్టర్ రోల్ ను అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. అక్కడకూలీలు తీసిన ట్రెంచ్ కొలతలు టేప్ తో కొలచి సంతృప్తి వ్యక్తం చేశారు. వేతనం పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని అదే విధంగా తాగునీరు, నీడ కొరకు షామియన తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు, అనంతరం అంగన్వాడి సెంటర్ ను తనిఖీచేసి చిన్నారుల మేధస్సును ఆట పాటలు రూపంలో పరీక్షించి అంగన్వాడీ పనితీరు పట్ల ఆదర్శంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాజుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, ఏపీవో శంకరయ్య, టెక్ని టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసులను ఆశ్రయించిన విజయశాంతి దంపతులు..

హైదరాబాద్, ఏప్రిల్ 12 (సమయం న్యూస్): టాలీవుడ్ సీనియర్ నటి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తోన్న చంద్రశేఖర్ అనే వ్యక్తిపై బంజర హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. తమను చంపుతామని బెదిరిస్తున్నాడని, తమ అంతు చూస్తామని చంద్ర కిరణ్ రెడ్డి మెసేజ్స్ చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. విజయశాంతి భర్త శ్రీనివాస్ ప్రసాద్. తాను అడిగి నంత డబ్బు ఇవ్వకపోతే తమ పరువు బజారుకీడుస్తానని.. ఇద్దరిని చంపేస్తానని బెదిరిస్తున్నాడంటూ



విజయశాంతి దంపతులు పోలీసులను ఆశ్రయించారు. శ్రీనివాస్ ప్రసాద్ పోలీసులను ఆశ్రయించడంతో చంద్ర కిరణ్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు.



## లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన

* **ఏం పీ కడియం కావ్య**

హన్మకొండ ఏప్రిల్ 12(సమయం న్యూస్): బల్దియా పరిధి ఏడవ డివిజన్ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం (జె ఎన్ ఎస్)లో జీ డబ్ల్యూ ఏం సి సాధారణ నిధులు రూ.90 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న వార్మ్ అప్ అండ్ లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణానికి శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేసిన వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ హన్మకొండ జిల్లా ఒలంపిక్స్ అధ్యక్షులు వరద రాజేశ్వర్ రావు జిల్లా బాడ్మింటన్ సెక్రటరీ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14 చివరి తేదీ

* **ఎం.పి.డి. ఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ,బి సి, మైనార్టీ ,ఈబీసీ యువత స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులను సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించిందని, కావున ఏప్రిల్ 14 లోగా తమ దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన



సేవా కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటన లో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈ పథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4 లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల ఒక రూపాయి నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ ఉంటుందని, 10% బ్యాంకు రుణం ఉంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ,30% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. చిన్ననీటిపారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని ,అత్యంత దుర్భల సమూహాలకు లక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందని ఆమె వెల్లడించారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహాలైతే అలాంటి



విద్యా కోచింగ్ సెంటర్ ద్వారా కోచింగ్ తీసుకుని నవోదయ స్కూల్లో అర్హత సాధించిన విద్యార్థులను మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారు ఈరోజు క్యాంప్ కార్యాలయంలో విద్యార్థుల అభినందించి భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఎన్నో అందించాలని విద్యా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు బెల్లంకొండ చిన్న శ్రావణి గారిని అభినందించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ట్రస్మ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు బెల్లంకొండ వెంకట్ విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అనధికారకంగా ఉద్యోగులు..
# విధులకు గైర్హాజర్ అయితే కఠిన చర్యలు తప్పవు

* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరింపు.**
* **మెదక్ పట్టణం లోని గోల్కొండ వీధి బస్తీ దావకాన విధులకు గైరాజరైన ఉద్యోగులను సస్పెండ్ చేసిన కలెక్టర్**

మెదక్ ఏప్రిల్12( సమయం న్యూస్) : మెదక్ గోల్కొండ వీధిలో బస్తీ దావకాన ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ పరిశీలన చేయనప్పుడు ఆసుపత్రి తాళం వేసి ఉండటం, చుట్టుపక్కల ప్రజలను ఆస్పత్రి పనితీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . విధుల్లో




ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్ న విధులకు రాకుండా ఆసుపత్రికి తాళం వేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేశారు. విధులకు హాజరు కాని ఈ ముగ్గురు వైద్య ,సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను క్రమశిక్షణగా నిర్వహించాలని, అప్పుడే తమ వృత్తి ధర్మానికి న్యాయం చేసిన వారు అవుతామని ప్రజలు నమ్మకాన్ని చూరగుంటామని, అన్నారు. క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని వైద్య సిబ్బంది తమ విధి నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ గోల్కొండ వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## BRS రజతోత్సవ సభకు పోలీస్ గ్రీన్ సిగ్నల్

**హన్మకొండ ఏప్రిల్12 ( సమయం న్యూస్) :** పోలీస్ పర్మిషన్ పత్రాలను తీసుకున్న మాజీ శాసనసభ్యు లు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీష్ కుమార్

* ఈనెల 27న వరంగల్ ఎల్కతు ర్తిలో BRS పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రజతోత్సవ సభకు అనుమతులు ఇచ్చిన పోలీసులు
* వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపి ఉత్తర్వు లను జారీ
* గతంలో బిఆర్ఎస్ పార్టీ సభలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో కోర్టుల ద్వారా అనుమతులు పొందడం జరి గింది. ఆ అనుభవం దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అనుమతుల కోసం హైకోర్టుకు వెళ్లడం జరిగింది. ఈరోజు పోలీస్ వారు ఇచ్చిన అనుమతులతో హైకోర్టులో బిఆర్ఎస్ పార్టీ వేసిన కేసును విత్ డ్రా చేసుకోనున్నది.


## ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే డౌన్..
# నిలిచిపోయిన యూపీఐ సేవలు యూజర్లు గగ్గోలు

హైదరాబాద్ ఏప్రిల్ 12 (సమయం న్యూస్) : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (UPI)లో శనివారం టెక్నికల్ ప్రాబ్లం రావడంతో డిజిటల్ పేమెంట్స్ నిలిచిపోయాయి. భారతదేశంలో చాలా మంది వినియోగదారులు డిజిటల్ చెల్లింపులకు వీలుకావడం లేదని రిపోర్ట్ చేస్తున్నారు. Paytm, ఫోన్ పే (PhonePe), గూగుల్ పే (Google Pay) డిజిటల్ పేమెంట్ యాప్‌లు పని చేయడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ మేరకు




సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో యూపీఐ చెల్లింపులలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం 12 గంటల సమయానికి సమస్య మరింత పెరిగింది. ఆ సమయంలో ఏకంగా 1200 మంది యూపీఐ చెల్లింపులపై రిపోర్ట్ చేశారు. 66 శాతం యూజర్లకు పేమెంట్ చేసే సమయంలో సమస్య తలెత్తినట్లు పేర్కొన్నారు. మరో 34 శాతం మంది యూజర్లకు ఫండ్ ట్రాన్స్ఫర్ కావడం లేదని రిపోర్ట్ చేశారు. ఇటీవల మార్చి నెలాఖరులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ ఉన్న యూపీఐ వినియోగదారుల టెక్నికల్ ప్రాబ్లమ్ తో పేమెంట్స్ చేయలేకపోయారని తెలిసిందే.

# ఐదు టైటిళ్ల...
# సీఎస్కే ఖాతాలో చెత్త రికార్డు!



ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిళ్లను గెలిచిన టీమ్‌లు రెండే. అందులో ఒకటి చెన్నై సూపర్ కింగ్స్. కానీ, ప్రస్తుత ఐపీఎల్ 18వ సీజన్‌లో మాత్రం ఏదీ కలిసిరావడం లేదు. ఆరంభ మ్యాచ్ మినహా.. ఆ తర్వాత ఒక్కదాంట్లోను విజయం దక్కలేదు. తాజాగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో చెపాక్ వేదికగా పోరులోనూ సీఎస్కేకు ఓటమి తప్పలేదు. ఈ క్రమంలో చెన్నై ఖాతాలో అత్యంత చెత్త రికార్డు నమోదైంది. ఐపీఎల్ చరిత్రలో సీఎస్కే తొలిసారి వరుసగా ఐదు మ్యాచుల్లో ఓడిపోవడం గమనార్హం. చెపాక్‌లో మూడు మ్యాచులు మొదటిసారి కోల్పోయింది. బంతులపరంగా ఐపీఎల్‌లో చెన్నైకి అత్యంత ఘోరమైన ఓటమి ఇదే. మరో 65 బంతులు ఉండగానే సీఎస్కేపై కేకేఆర్ విజయం సాధించింది. ఈ సీజన్‌లో ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే మిగతా ఎనిమిది మ్యాచుల్లో చెన్నై కనీసం 7 గెలవాల్సి ఉంటుంది. ఇందులో ఏ ఒక్కటి ఓడినా ఇంటిముఖం పట్టడమే. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

**మా బ్యాటర్లు దృష్టిపెట్టాలి: ధోనీ**

''గత కొన్ని మ్యాచులుగా మాకు ఏదీ కలిసిరావడం లేదు. సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. కేకేఆర్‌పై తగినన్ని పరుగులు చేయలేదనేది వాస్తవం. రెండో ఇన్నింగ్స్‌లో బంతి కాస్త నెమ్మదిస్తుందని భావించాం. కానీ, తొలి ఇన్నింగ్స్ నుంచి బ్యాటింగ్‌కు కష్టంగా మారింది. నాణ్యమైన స్పిన్నర్లు కలిగిన కేకేఆర్‌ను అడ్డుకోవడం తేలికేం కాదు. మేం సరైన పార్టనర్‌షిప్‌లను నమోదు చేయలేదు. మా ఓపెనర్లు మంచి బ్యాటర్లే. నాణ్యమైన క్రికెట్ షాట్లు ఆడే క్రికెటర్లు. ఇతర ఆటగాళ్లతో పోల్చడం సరైంది కాదు. అయితే, స్కోరు కార్డును చూసి నిరాశ చెందకుండా ఉండాలి. ఆరంభంలో త్వరగా వికెట్లను కోల్పోతే మిడిలార్డర్ కాచుకుని ఉండాలి. భాగస్వామ్యాలను నమోదు చేయాలి. ఆ విషయంలో మేం వెనకబడ్డాం'' అని సీఎస్కే కెప్టెన్ ధోనీ వెల్లడించాడు.

# పంజాబ్ బ్యాటర్ల వీరబాదుడు..
# సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందు భారీ లక్ష్యం



హైదరాబాద్: ఐపీఎల్ 2025లో భాగంగా ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందు పంజాబ్ కింగ్స్ భారీ లక్ష్యం ఉంచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 245 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (82; 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (36; 13 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) అదే జోరును కొనసాగిస్తూ క్రీజులో ఉన్నంతసేపు విధ్వంసం సృష్టించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (42; 23 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) కూడా మెరుపులు మెరిపించాడు. చివర్లో స్టొయినిస్ (34*; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) దంచికొట్టాడు. నేహల్ వధేరా (27) ఫర్వాలేదనిపించగా.. శశాంక్ సింగ్ (2), మ్యాక్స్‌వెల్ (3) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. సన్‌రైజర్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 4, ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టారు.

**దంచుడే దంచుడు..**

ఇన్నింగ్స్ ఆరంభం నుంచే పంజాబ్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. షమి వేసిన తొలి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. కమిన్స్ వేసిన నెక్స్ట్ ఓవర్‌లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టిన ప్రియాంశ్.. షమి వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో 6, 6, 4 బాదేశాడు. అదే ఓవర్‌లో చివరి బంతిని ప్రభ్‌సిమ్రన్ స్టాండ్స్‌లోకి పంపడంతో స్కోరు 50 దాటింది. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన ప్రియాంశ్.. తర్వాత బంతికే నితీశ్ రెడ్డికి చిక్కాడు.

# SOCIAL LOOK



దుస్తుల ప్రచారకర్తగా సమంత



పరదా' మూవీ ప్రమోషన్స్ మొదలు పెట్టిన అనుపమ




బ్లూ డ్రెస్‌లో మానుషి చిల్లర్




టెలివిజన్ షో కోసం అనసూయ







స్టైలిష్‌గా అన్ను



విహార యాత్రలో ఐశ్వర్య రాజేశ్

# సినిమా

## 'విశ్వంభర' రామ.. రామ



మెగాస్టార్ చిరంజీవి, వశిష్ఠ దర్శకత్వంలో రానున్న చిత్రం 'విశ్వంభర'. చిరు సరసన త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్, సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్‌చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన వచ్చింది. తాజాగా హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ 'రామ.. రామ' సాంగ్ ను విడుదల చేశారు. 'రాములోరి గొప్ప చెప్పుకుందామా.. సాములోరి పక్కన ఉన్న సీతమ్మ లక్షణాలు చెప్పుకుందామా' అంటూ సాగే ఈ సాంగ్‌కు సరస్వతి పుత్ర రామ జోగయ్య శాస్త్రి లిరిక్స్‌అందించారు. ఆస్కార్ గ్రహీత, ప్రముఖ మ్యూజిక్‌డైరెక్టర్ ఎంఎం కీరవాణి బాణీలు అందించారు. శంకర్ మహదేవన్, లిప్సిక అద్భుతంగా ఆలపించారు. శ్రీరాముడి గొప్పతనం, హనుమంతుని వైభవాన్నీ తెలియజేస్తూ సాగిన ఈ సాంగ్ గూస్ బంప్స్‌తెప్పిస్తోంది. మెయిన్ గా ఆర్ట్ వర్క్ మేకర్స్ నిర్మాణ విలువలు స్టన్నింగ్ గా కనిపిస్తున్నాయి. ఈసందర్భంగా చిరు స్పందిస్తూ. 'నా ఇష్టదైవం పుట్టినరోజున, నా ఇష్టదైవం గురించి పాట'. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్‌చేశాడు.

## చిత్రాంగద కవ్వింపులు



లేటు వయసులో తరగని అందచందాలతో కుర్రకారు హృదయాన్ని దోచేస్తోన్న నటి చిత్రాంగద సింగ్. తొలుత మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించిన ఈ బ్యూటీ.. 'హజారోన్ ఖ్వాయిషేన్ ఐసీ' మూవీతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలోనే తన నటనకు గాను ఉత్తమ మహిళా అరంగేట్రం అవార్డును అందుకుంది. అనంతరం ఈ అమ్మడు ఖేల్ ఖేల్ మేన్‌లో చిన్న పాత్రలో కనిపించింది. ఇటీవల 'ఖాకీ: ది బెంగాల్ చాప్టర్'లో తన నటనతో మెస్మరైజ్‌చేసింది. ప్రస్తుతం హౌస్‌ఫుల్ 5, రాత్ అకేలి హై 2లో నవాజుద్దీన్ సిద్ధిఖీతో స్క్రీన్ స్పేస్ షేర్ చేసుకుంటోంది. ఇలా వరుస సినిమా ఆఫర్స్ జోరులో ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలోనూ అంతే ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. తాజాగా ఇన్‌స్టా వేదికగా తన ఫొటో షూట్ పిక్స్ షేర్ చేసింది. ఇందులో ఈ ముద్దుగుమ్మ వయ్యారాలన్నీ ఒలకబోస్తూ రెచ్చిపోయింది. బంగారు బ్లౌజు వంగపువ్వు రంగు చీరలో.. కవ్వింపు చూపులతో అదరగొట్టింది. ఈ భామ షేర్ చేసిన పిక్స్ ప్రస్తుతం నెట్టింట గుబులు రేపుతోంది. చిత్రాంగదలో మునుపటి కంటే గ్లో పెరిగిందంటూ ఫ్యాన్స్ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

## జాన్వీకి సర్‌ప్రైజ్ గిఫ్ట్





సినీ ఇండస్ట్రీలో రైజింగ్ హీరోయిన్ గా వెలిగిపోతున్న బ్యూటీ జాన్వీ కపూర్. ఇటీవల టాలీవుడ్ లో వరుసగా అగ్ర హీరోల సరసన నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇదే సమయంలో ఈఅమ్మడు తన సంపాదనను తెలివిగా ముంబైలోని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెడుతూ భారీగా లాభాలార్జిస్తోంది. కాగా.. ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మను బిర్లా వారసురాలు అనన్య సర్‌ప్రైజ్ చేసింది. రూ.5 కోట్లు విలువ చేసే పర్పుల్ కలర్ లంబోర్గిని కారును గిఫ్ట్‌గా పంపించింది. ఆ గిఫ్ట్ ప్యాక్‌పై 'ప్రేమతో నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు వెళ్తోన్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జాన్వీ, అనన్య బిర్లా చాలా కాలంగా ఫ్రెండ్స్. బిర్లాల వారసురాలైన అనన్య 2016లో జిమ్ బీన్జ్ నిర్మించిన తన తొలి సింగిల్ 'లివిన్ ది లైఫ్'తో సంగీత ప్రపంచంలో అడుగుపెట్టింది. 'మీంట్ టు బి' సహా అనన్య నెక్స్ట్ సింగిల్స్ విడుదలకు సిద్ధమవుతున్నాయి. భారతదేశంలో ఆంగ్ల భాషా సింగిల్‌కు ప్లాటినం హోదాను సాధించిన మొదటి భారతీయ కళాకారిణిగా ఈ భామకు గుర్తింపు దక్కింది. అనన్య ఇటీవల సౌందర్య ఉత్పత్తుల వ్యాపారంలోకి అడుగు పెడుతున్నట్లు ప్రకటించారు. దీనికి జాన్వీకపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం వర్క్ చేస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన కానుకను ఆమెకు పంపించారని వార్తలు వస్తున్నాయి.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.